# చీకటి దీపాలు

రాచకొండ ఉమాకుమార్ శాస్త్రి


సత్తిబాబుకి భగవంతుడంటే అపారమైన నమ్మకం. అంతే విశ్వాసం. ఎందుకంటే తను పిలిచినప్పుడల్లా పలుకుతూ ఉంటాడు కాబట్టి. ఆ భగవంతుడు అందరిలో ఉండొచ్చు. ఉండకపోవచ్చు. అది తనకు సంబంధించిన విషయం కాదు.

ఆరడుగుల ఎత్తు, నల్లటి, గంభీరమైనటువంటి విగ్రహం సత్తిబాబుది. పెనుతుఫానులో నుండి పుట్టుకొచ్చిన పిడుగయినా సరే మెరుపు వేగంతో వెనక్కి వెళ్లవలసిందే అతడ్ని చూసి!

సత్తిబాబుది రెండవ వివాహమే. మొదటి పెళ్లి వల్ల ఇద్దరికీ పిల్లలులేరు. ఇప్పటి వివాహం వల్ల కూడా ఇంకా కలగలేదు. కానీ, ఈ మధ్యే ఆశ కొంచెం చిగురిస్తోంది.

ఆ రోజు ఆదివారం. ఉదయం ఎనిమిది కావస్తోంది. కాఫీ తాగుతూ, సిగరెట్టు కాలుస్తూ ఆలోచిస్తున్నాడు సత్తిబాబు.

వడ్డీకి యాభై వేల రూపాయలు ఏడాదిక్రితం వెళ్లినవి ఇంతవరకు రాలేదు. వెళ్లినవి యాభై వేలే అయినా వ్రాయబడ్డవి డెబ్బయి



అయిదు వేలు. వ్రాయబడ్డ వడ్డీ నూటికి రెండ్రూపాయలే అయినా వసూలు కాబడుతున్నది నూటికి అయిదు రూపాయలు మాత్రమే. రెండు ఖాళీ నోట్ల మీద సంతకాలు వేరేగా నిక్షిప్తించబడి ఉన్నాయి. పుచ్చుకున్న ఆసామీ రెండు నెలలుగా వడ్డీ కట్టట్లేదు. ఏమీ పట్టనట్లు దాటేస్తున్నట్లనిపిస్తోంది సత్తిబాబుకి. ''గుండెలు గుద్ది, రక్తం పిండి మరీ వసూలు చెయ్యాలి.'' అనే నిశ్చయానికి వచ్చేడతను.

క్షీరసాగర మధనం చేస్తేనేగానీ 'లక్ష్మీ తల్లి' పుట్టుకురాలేదు. తీరా వచ్చేక ఆ భగవంతుడు మాయచేసి తన్నుకుపోయేడు. ఈ రోజుల్లోనూ అంతే. లక్ష్మి తల్లిని సంపాదించాలన్నా, రక్షించుకోవాలన్నా చాలా కష్టపడాలి. తను చేసే వడ్డీ వ్యాపారంలో ఇంకా ఎక్కువ కష్టపడాలి.

అసలుకు ఎసరు తగలకుండా వడ్డీల్లోనే సకాలంలో అసలును రాబట్టేయాలి. తప్పనప్పుడు దొంగ సంతకాలు పెట్టాలి. పెట్టించాలి. తప్పుడు దావాలు వెయ్యాలి. ప్లీడర్లని మేపాలి. కోర్టుల వెంట తిరగాలి. ముఖ్యంగా పోలీసుల్తో సఖ్యంగా ఉండాలి. గవర్నమెంటు ఉద్యోగస్తుడికి అప్పు ఇస్తే, వాడి బ్యాంకు పుస్తకం తన దగ్గర ఉంచుకుని జీతం రోజున అప్పు వసూలు చెయ్యాలి. రిటయిరు అయిన వాడు అయితే, వాడి పింఛను పుస్తకం వశపర్చుకుని గుప్పెట్లో పెట్టుకోవాలి. వారి కుటుంబ సభ్యుల తిట్లు తినాలి. శాపాలు భరించాలి. ఉసుర్లు పోసుకోవాలి. చివరికంటూ పోరాడి తన డబ్బు తను వసూలు చేసుకోవాలి. యములవారికన్నా కఠినంగా ప్రాణాలు తోడెయ్యాలి. ఇంత కష్టపడితే చివరకి మిగిలేది'ఫైనాన్సోళ్ల రాక్షసులు. అప్పనంగా సంపాదిస్తారు.' అనే నింద.

అయినా, మంచి, చెడ్డలకు భయపడుతూ, నీతి నియమాలకి కట్టుబడితే ఈ ఫీల్డులో నిలబడలేరు.

పుచ్చుకున్నవాడు భగవంతుడని తెలిసినా కుబేరుడు వడ్డీ వసూలు చేయడం మానలేదు. పుచ్చుకున్న పాపంకి భగవంతుడూ కట్టటం మానలేదు.

మానవమాత్రులం మనమేపాటి అనుకుంటాడు సత్తిబాబు. బంగారంమీద, ఇంటి కాయితాలమీద, డయిలీ ఫైనాన్సు, ఇంకా ప్రోనోట్ల మీద మొత్తం కలసి సుమారు మూడుకోట్ల వరకు మార్కెట్లో డబ్బు తిప్పుతున్నాడు అతను. టర్నోవరులో ఒక శాతం దేవుడి హుండీలో ప్రతీ ఏటా వేస్తాడు.

ప్రస్తుతం సత్తిబాబు ఆలోచిస్తున్న ఆసామీ పేరు 'రావు'.

***

అతని పేరు రావు. కానీ, అతన్ని అందరూ కుచేలరావు అని పిలుస్తారు. కుచేలుడికి అటుకులు సహాయపడినట్లు, కుచేలరావుకి రెవెన్యూ స్టాంపులు సహాయపడుతుంటాయి. కానీ, ఆదుకోడానికి వచ్చినవాడు శ్రీకృష్ణుడి రూపంలో మాత్రం రావట్లేదు.

ఒక ప్రయివేటు కంపెనీలో చిన్న ఉద్యోగం. భార్యా, ఇద్దరాడపిల్లలతో చాలీచాలని జీతంతో జీవన భారాన్ని నడుపుకు వస్తున్నాడు. పనికిరాక కూలపడిన కర్ర సంచీలా ఉంటాడతను. చెడపు తగిలిన చెట్టులా ఎండిపోయుంటుంది అతని భార్య. మురికిపట్టిన ముత్యాల్లా ఉంటారు వారి పిల్లలు.

తాతలనాటి ఆస్తిగా మిగిలిన పెంకుటింటిలో కూర్చుని ఉన్నాడు కుచేలరావు. అతని భార్య కాంచన మడిగట్టుకుని బ్రాహ్మలకు వడ్డన చేస్తోంది. ఆ రోజు ఆదివారం. కుచేలరావు తల్లి తద్దినం. మధ్యాహ్నం రెండు కావస్తోంది. తిథి కొంచెం ఆలస్యంగా తగిలింది. అందువల్ల భోజనాలు ఆలస్యం అయ్యేయి. శ్రద్ధతో చేస్తున్నప్పటికీ కుచేలరావు ఆలోచనలు తీర్చవలసిన బాకీల చుట్టూ, మోయవలసిన బాధ్యతల చుట్టూ భ్రమిస్తున్నాయి.

కొందర్ని అదృష్టం వరిస్తుంది. అన్ని అదృష్టాల్లోకి డబ్బుతో ముడిపడిన అదృష్టమే ప్రధాన పాత్ర వహిస్తుంది. అదే లక్ష్మి తల్లి అనుగ్రహం. అనుగ్రహం ఉన్నప్పటికీ అదృష్టం లేని వాడు కుచేలరావు. తన జీవితంలో లక్ష్మితల్లి పచ్చనోటు మీద ఎర్రస్టాంపు ద్వారా తప్ప మరో మార్గంలో అనుగ్రహించలేదు. అలా అనుగ్రహించిన లక్ష్మి తిరిగి వెళ్లిపోయేదే గానీ స్థిరాసనం వేసుక్కూర్చునేది ఎంత మాత్రం కాదు. తన తల్లి కేన్సరు చికిత్స కోసం చాలా డబ్బు ఖర్చుపెట్టవలసొచ్చింది కుచేలరావుకి. అందుకోసం అతను చాలా చోట్ల అప్పులు చేసాడు. ఒక బాధ్యత గల కొడుకుగా తన తల్లికి వైద్య సేవలు అందించి, కొంత ఋణం తీర్చుకోగలిగేడు. కానీ, నయం లేని కాన్సరుతో తన తల్లి చనిపోయింది. తను చేసిన ఋణం మాత్రం మిగిలిపోయింది. చేసిన అప్పులు తీర్చటానికి మళ్లీ అప్పు చేస్తూ కొన్ని తీర్చగలిగేడు. చాలామట్టుకు తీర్చలేక పోయాడు. అందులో ప్రధానమయినది సత్తిబాబుది. కానీ, అదే ప్రమాదమైనదని కుచేలరావుకి తెలీలేదు.

క్షీరసాగర మధనం చేస్తేనేగానీ 'లక్ష్మీ తల్లి' పుట్టుకురాలేదు. తీరా వచ్చేక ఆ భగవంతుడు మాయచేసి తన్నుకుపోయేడు. ఈ రోజుల్లోనూ అంతే. లక్ష్మి తల్లిని సంపాదించాలన్నా, రక్షించుకోవాలన్నా చాలా కష్టపడాలి.

అతని ఆలోచనల్ని చీలుస్తూ ''రావుగారున్నారా!'' అనే పిలుపు బయటనుండి ఫోర్సుగా వచ్చింది. కాంచనని వెళ్లి చూడమన్నాడు. ఆమె బయటకి వెళ్లి జడుసుకున్నట్లు లోపలికి వచ్చి

''పోలీసులొచ్చేరండి!'' అని భయపడుతూ చెప్పింది. తుళ్లిపడ్డాడు కుచేలరావు. గతుక్కుమన్నారు బ్రాహ్మలిద్దరూ.

బయట ఇద్దరు కాన్‌స్టేబుల్స్ వారి పక్కనే ఒక వ్యక్తి ఉన్నారు. వాళ్లకి ఎదురుగా వరండాలో నిలబడ్డాడు కుచేలరావు.

''నువ్వేనా రావంటే?'' అని ఒక పోలీసతను అడిగేడు. అవునని తలూపేడు కుచేలరావు.

''ఎస్సయిగారు నిన్ను తీసుకు రమ్మన్నారు. పద.'' అన్నాడతను.

కుచేలరావు గొంతుక పిడచగట్టుకుపోయింది. కొంచెం ధైర్యం తెచ్చుకుని ''దేనికండీ?'' అని అడిగేడు.

''దేనికో చెప్తేనే కానీ రావా?!'' అని మరో పోలీసతను అడిగేడు.

మరి కొంచెం ధైర్యం తెచ్చుకుని ''అయ్యా. ఇవాళ మా అమ్మగారి ఆబ్దీకం. లోపల భోజనాలు అవుతున్నాయి. పని పూర్తయిపోగానే వచ్చేస్తాను.'' అని వినయంగా అన్నాడు కుచేలరావు.

ఆ వచ్చిన పోలీసు వారికి ఎందుకోగాని, కుచేలరావులో 'తల్లి ఆవు' కనబడినట్లుంది. సాయంత్రం అయిదు గంటలకి

స్టేషనుకి రమ్మని, రాకపోతే ప్రమాదం అన్నట్లుగా చెప్పి వెళ్లిపోయారు. వాళ్ల వెనుకే ఆ మూడో వ్యక్తి వెళ్లిపోయాడు.

లోపలికి వచ్చి కుప్ప కూలి పోయాడు కుచేలరావు. తనకి తెలిసిగానీ, తెలీకగానీ ఎటువంటి నేరం చెయ్యలేదు. మరెందుకు స్టేషనుకి రమ్మన్నారో అర్థం కాక ఆందోళనగా ఉందతనికి.

పోలీస్‌స్టేషనుకి పిలవబడాలంటే నేరాలే చెయ్యఖర్లేదన్న సంగతి కుచేలరావుకి ఇంకా తెలీదు.

అయినా, తల్లి ఆవు పులి దగ్గరకి ధైర్యంగా వెళ్లగలిగిందేమో గాని, అదే పోలీస్‌స్టేషనయితే వెళ్లక పోదునేమో?!

పాపం, కుచేలరావు భయంతో చల్లబడి, చతికిలబడిపోయాడు.

***

సాయంత్రం అయిదు గంటలవుతోంది. స్టేషను వరండాలో, కుచేలరావు స్టేషను వ్యవహారాల్లో అనుభవం ఉన్న అతని మిత్రుడొకతను నిలబడున్నాడు. ఉదయం కుచేలరావు ఇంటికి పోలీసుల్తో వచ్చిన మూడో వ్యక్తి అక్కడే ఉన్నాడు. వాళ్లకి కొంచెం ఎడంగా'సెటిల్‌మెంటు కింగు'గా పిలవబడే హెడ్డు కానిస్టేబుల్ పర్వతరావు ఉన్నాడు. అప్పటికి అతను ఉపన్యాసం మధ్యలో ఉన్నాడు. కుచేలరావు కేసును ఎస్సయిగారు అతనికి అప్పచెప్పేరు.

''ప్రతీ వాడిలోని ఆ భగవంతుడ్ని చూడాలనంటే పోలీసోళ్ళు ఉద్యోగాలు చేయలేరురా నాయనా. స్వామీజీ వేషంలో రాసలీలలు జరిపినోడి మీద రిపోర్టు వస్తే, వాడిలో పరబ్రహ్మస్వరూపాన్ని చూడాలా లేక తెచ్చి లోపల పడెయ్యాలా? వార్‌ఫీల్డులో కృష్ణుడు ఏంటి చెప్పేడు? ముందు చూపించినోడ్నల్లా ఏసుకు పొమ్మన్నాడు. ఆ తరువాతే మిగతావన్నీను. డ్యూటీ ఫస్టన్నమాట. రిపోర్టురాగానే ముందు మనిషిని తెచ్చి లోపల పడెయ్యటం, సెటిలయితే రాజీ చేసేడం, క్రానిక్కయితే కోర్టుకు తోలడం. అంతే సంగతులు'' అని అన్నాడు పర్వతరావు. అందుచేత సెటిలవుతావా లేక కోర్టుకు పోతావా అని కుచేలరావుని తేల్చుకోమన్నాడు.

అసలు విషయం ఏంటంటే – సత్తిబాబు కుచేలరావు మీద ఆ మూడోవ్యక్తి ద్వారా ఒక రిపోర్టు ఇప్పించేడు. అందులో సారాంశం – అప్పుతీర్చ

మని అడగడానికెళ్తే, కుచేలరావు తీర్చనన్నాడనీ, దిక్కున్నవాడితో చెప్పుకోమన్నాడనీ...టూకీగా రిపోర్టులో విషయాలు.

ఆ మూడోవ్యక్తి ద్వారా సత్తి బాబుని చాలాసేపు బ్రతిమలాడుకున్న తరువాత ఒక ఒప్పందానికి వచ్చేరు. పదిరోజుల్లో బాకీ మొత్తం కుచేలరావు తీర్చెయ్యటానికి. లేని పక్షంలో కుచేలరావు మిత్రుడు తన సొంత పూచీతో అప్పు తీర్చటానికి సెటిలయ్యేరు.

కుచేలరావు ఇంటికి చేరే సరికి రాత్రి పదిగంటలయింది. భర్త క్షేమంగా తిరిగి వచ్చినందుకు వేయి దేవుళ్లకు కోటి నమస్కారాలు పెట్టుకుంది కాంచన.

తన మిత్రుడికి కృతజ్ఞత ఎలా తెలపాలో బోధపడలేదు కుచేలరావుకి.

''కళ్ళు తెరవబడని చట్టంకి, కళ్లు మూయబడ్డ న్యాయంకి మధ్య సంఘర్షించి నిర్దోషిగా రుజువు చేసుకోవాలంటే నువ్వు చాలా కష్టాలు పడాలి సుమా'' అని మిత్రుడు కుచేలరావుని హెచ్చరించేడు. బాకీ తీర్చే మార్గం అన్వేషించమన్నాడు.

రాత్రి కుచేలరావుకి నిద్రపట్టలేదు. తన తల్లిని, భార్యని, పిల్లల్ని, తన అసహాయతని తల్చుకుని కుమిలిపోయేడు.

జీవితంలో ప్రతీదీ డబ్బుతోనే ముడిపడుంది.

''తెల్లవారితే పాలు కొనుక్కోవాలి. నీళ్లు కొనుక్కోవాలి. కరంటు కొనుక్కోవాలి. నిత్యావసరాలు పోషణార్థం కొనుక్కోవాలి.

పిల్లలకి చదువులు కొనుక్కోవాలి. రోగాలొస్తే వైద్యం కొనుక్కోవాలి. ఎక్కువ కష్టంకి తక్కువ జీతం కొనుక్కోవాలి. ఇలా జీవితంలో చాలా... అలా కొనుక్కుంటూనే ఉండాలి. ప్రస్తుతానికి పీల్చుకునే గాలి తప్ప అన్నీ కొనుక్కోవలసినవే. గాలి కూడా కొనుక్కోవలసిన పరిస్థితి వస్తే తనలాంటి వాళ్ల గతి ఏంటవుతుందో తెలీదు''

తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించే తెలివితేటలు, ధైర్యం కుచేలరావుకి లేవు. ఎంత ఆలోచించినా అతనికి డబ్బు వచ్చే మార్గం కనబడట్లేదు. కళ్ల ముందు జయిలు, సత్తిబాబే కనిపిస్తున్నారు. తనలో ఉప్పుని ఎలా తొలగించుకోవాలా అని సముద్రుడు ఆలోచిస్తున్నట్లు ఆలోచిస్తున్నాడు కుచేలరావు.

***

ఆరోజు మధ్యాహ్నపు సూర్యుడు భగ్గున మండుతున్నాడు. హైవే రోడ్డుకివతల నిలబడున్నాడు కుచేలరావు. ఒక చేతిలో పళ్ల సంచీ ఉంది. అతని వెనుకగా ఒక పోస్టు డబ్బా ఉంది. దాని పక్కన బల్లమీద పళ్లు అమ్ముకునే వాళ్లున్నారు. పేవుమెంటు మీద పాదచారులు నడుస్తున్నారు.

కుచేలరావు మదిలో ఆలోచనలు ఆందోళనగా పరిగెడుతున్నాయి. గడువు సమయం సమీపిస్తోంది. మిత్రుడు భరోసా ఇస్తున్నా తన భయంకి ధైర్యం సరిపోవట్లేదు. అలా ఆలోచిస్తూనే అనాలోచి




మర్రిచెట్టుతో పోలిస్తే ఎంత లావు చెట్టైనా దిగదుడుపే అన్నట్టు, అభి ఎంతబాగా యాక్ట్ చేసినా, తగిన గుర్తింపు రావట్లేదు. ఎందుకంటే అతను మహానటుడు అమితాబ్ కొడుకు కాబట్టి, జనం ఓవర్ ఎస్టిమేట్ చేయడం... వారు ఆశించినంత నటన కనబడకపోవడంతో అవి దెబ్బతినడం షరామామూలుగా జరుగుతూనే వుంది. ఎంత కష్టపడ్డా చాక్లెట్ బాయ్‌గానో, లేక అమితాబ్ కొడుకుగానో తప్ప సొంత స్టైయిల్ మాత్రం రాలేదు. దాంతో, బంటి ఔర్ బబ్లీ, సర్కార్ సినిమాల్లో తండ్రితో కలిసి నటించి తన సత్తా నిరూపించుకునేందుకు శతవిధాలా ప్రయత్నించాడు. ఈ ప్రయత్నం కాస్తా ఫలించింది. దాంతో, ప్రేక్షకులు ఇపుడు అతన్ని అమితాబ్ కొడుకులా గాక అభిషేక్ బచ్చన్‌లా చూడ్డానికి అలవాటు పడుతున్నారు. కనీసం ఇకనైనా ఈ చాక్లెట్‌బాయ్ సొంతముద్ర వేయించుకోగలడని ఆశిద్దాం.

తంగా రోడ్డు దాటబోయేడు కుచేలరావు.

అంతే – కుడి వైపునుండి ఒక లారీ కీచుమని బ్రేకు వేసిన శబ్దం 'ఫట్'మని కొబ్బరికాయ పగిలినట్లు మరొక శబ్దం...ఘొల్లున అరిచిన జనం శబ్దంతో ఒక్కసారిగా దద్దరిల్లిపోయింది అక్కడి వాతావరణం.

అరర్రే ఏవయింది? మహా ఘోరం జరిగిపోయింది. అంతవరకు అక్కడున్న మనిషి ఇంతలోనే ఏమయిపోయాడు? కొందరు చూడలేక మొహం తిప్పేసుకున్నారు. కొంతమంది ముందుకు తోసుకుని వచ్చి చూసి, కడుపులో తిప్పినట్లు వెనక్కి వెళ్లిపోతున్నారు. లారీ కొత్త బండిలా ఉంది. డ్రయివరు పారిపోయేడు. ఆపడానికి ప్రయత్నించేలోగా అంతా జరిగిపోయింది. అక్కడ పళ్లు అమ్మే ముసల్ది కుచేలరావుని చూసి జబ్బు మనిషిగానూ, జోగుతున్నట్లుగాను గమనించింది. కానీ, ఆ సంగతి ఆ తరువాత గాభరాకి మర్చిపోయింది.

రోడ్డు మధ్యలో వెల్లకిల్లా పడున్నాడు కుచేలరావు. తల వెనుకనుండి రక్తం కారుతోంది. లారీ చక్రాలు అతని గుండెమీంచి వెళ్లిపోయాయి. అతి భయంకరంగా కనిపిస్తున్నాడతను.

''అమ్మా!'' అని అరిచిన అతని నోరు అలాగే తెరుచుకుపోయింది. ''ఏ లోకాల్లో దాక్కున్నావో, ఇప్పటికయినా కళ్లు తెరిచి నా వాళ్లని రక్షించు మహాప్రభో!'' అని శూన్యంలోకి వెతుకుతున్నట్లు అతని కళ్లు చూస్తూ ఉండిపోయాయి. అతని ఆవేదన రక్తం అయి రోడ్డుమీద పారుతోంది.

కొంతసేపటికి పోలీసువారు రంగంలోకి దిగేరు. ఫార్మాలిటీసు ముగించేక శవాన్ని మార్చురీకి తరలించేరు.

''పోతే పోయాడు గానీ, ఇన్సురెన్సు వచ్చే బండికింద పడ్డాడు'' అని తనలో తను గొణుక్కున్నాడు శవాన్ని వెనకెక్కిస్తున్న డ్రయివరు.

కళ్లారా ఏక్సిడెంటు చూసిన పోస్టు డబ్బా మాత్రం కడుపులో నిజం దాచుకున్నట్లు నిలబడుంది.

***

సత్తిబాబుకి తను తండ్రి కాబోతున్నాడన్న విషయం తెలిసి చాలా సంతోషంగా ఉన్నాడు. ఇన్నాళ్లకి భగవంతుడు కరుణించేడు. కానీ, అటువంటి సమయంలో కుచేల రావు మరణవార్త విని ఆశ్చర్యపోయాడు. చేసిన ప్రయత్నం కొంతవరకు వృధా అయినందుకు చిరాకు పడ్డాడు. కానీ, అంతలోనే అతను ఎందుకో భయపడ్డాడు. రావలసిన డబ్బు కోసం చిన్న ట్రీట్మెంటు ఇచ్చేడు తను. లేకపోతే వెధవలు లొంగరు. అందువల్ల గానీ, ఇలా జరిగిందా అని అతనికి అనిపించింది. చాలా డిస్టర్బయ్యేడు. అంతా అపశకునంగానూ, అసందర్భంగానూ తోచింది. ఆ చావుకీడు తన పుట్టబోయే బిడ్డకి తగులుతుందేమోనని భయపడ్డాడు. అందుమీదట అతను భగవంతుడికి ఇష్టమైన భక్తులందరిలోనూ దూరి రక్షించమని వేయి విధాల ప్రార్థించేడు. కొంతసేపటికి అతని నరాల్లో వేయి కిలోవాట్ల దివ్యశక్తి ప్రవేశించినట్లు ఏదో స్ఫురించింది.

ఒక రోజున–

నాదస్వరపు మంగళవాయిద్యాలతో మారుమోగింది శ్రీరాములవారి కోవెల. సత్తిబాబు దంపతులు ఆ రోజున సీతారాముల వారి కళ్యాణం జరిపించేరు. మధ్యాహ్నం పేదలకు అన్న సంతర్పణ, బట్టలు పంచేరు. రాత్రి హరికథా కాలక్షేపం జరిపించారు. అంగరంగ వైభవంగా రాముల వారి కోవెల ఘన ఘనలాడింది. సత్తిబాబు హాయిగా హరికథని తిలకిస్తున్నాడు. గుడి మధ్యలో, అడుగు లేక అడుగున్నర ఎత్తుగల సీతారాముల వెండి విగ్రహాలు నిలబడి ఉన్నాయి. పక్కనే లక్ష్మణ, ఆంజనేయస్వాముల వార్ల విగ్రహాలు ఉన్నాయి. బంగారు నగలతో, పుష్పమాలలతో అలంకరించబడి దివ్య తేజస్సుతో ధగ, ధగ లాడుతున్నాయి ఆ విగ్రహాలు. ఆ విగ్రహాలని సత్తి బాబు దంపతులు తయారు చేయించి శ్రీరాములవారి కోవెలకి సమర్పించేరు. గుడి ట్రస్టులో కొంత డబ్బు కూడా జమ చేసారు.

సత్తిబాబుకి ఎంతో ప్రశాంతంగా ఉంది. ఆపాటి యోగ్యత ఆ భగవంతుడు తనకి కలిగించినందుకు సర్వదా ఋణపడి ఉంటాడు. అతను శివుడి మెడలో పాములా చాలా ధైర్యంగా ఉన్నాడు. అతను రాముడిలో ఐక్యమయిపోయిన రావణుడిలా కూడా కనిపిస్తున్నాడు.

గుడి మధ్యలో, అడుగు లేక అడుగున్నర ఎత్తుగల సీతారాముల వెండి విగ్రహాలు నిలబడి ఉన్నాయి. పక్కనే లక్ష్మణ, ఆంజనేయస్వాముల వార్ల విగ్రహాలు ఉన్నాయి. బంగారు నగలతో, పుష్పమాలలతో అలంకరించబడి దివ్య తేజస్సుతో ధగ, ధగ లాడుతున్నాయి ఆ విగ్రహాలు. ఆ విగ్రహాలని సత్తి బాబు దంపతులు తయారు చేయించి శ్రీరాములవారి కోవెలకి సమర్పించేరు.

కానీ, సీతమ్మవారు మాత్రం ఎవరో చేసిన పాపానికి ప్రతిమగా మారినందుకు సిగ్గుతో తల వంచుకుని నిలబడినట్లుందావిడ.

***

అమావాస్య చంద్రుడు ఆకాశాన్ని చీకటితో అలుముకుపోయున్నాడు. చల్లగా వీస్తున్న గాలి కుచేలరావు ఇంట్లోకి మెల్లగా భయపడుతున్నట్లు ప్రవేశిస్తోంది. కాంచన కూర్చున్న గదిలో ఒక చిన్న దీపం కుచేలరావు ఫోటో ముందు వెలుగుతోంది. ఆ మసక వెల్తురులో కాంచన కళ్లు నిప్పు కణికల్లా మండుతున్నాయి. ఆమె చేతిలో ఒక ఉత్తరం గల కవరుంది. అప్పటికి ఆ ఉత్తరం ఎన్నిసార్లు చదివిందో ఆమెకే తెలీదు.

కుచేలరావు చనిపోయిన మూడోరోజున అతని పేరు మీద ఒక కవరొచ్చింది. కుచేలరావు పేరుమీద ఉండటం వల్ల అది ఎవరూ ముట్టుకోలేదు. లోకలుగా పోస్టు చేసినట్లుంది ఆ కవరు. కార్యక్రమాల హడావిడిలో దాని సంగతి మర్చిపోయింది కాంచన. పన్నెండు రోజుల తరువాత గుర్తుకొచ్చి ఆ కవరు తీసి అందులో ఉత్తరం చదివింది. అది చదివేక ఆమె హృదయం బ్రద్దలయి శోక సముద్రపు గర్భంలో వెలికి తీయలేని లోతుల్లోకి జారిపోయింది. ఆ ఉత్తరం కాంచన కోసం కుచేలరావు రాసింది. అందులోకి వెళితే –

***

**కాంచన!**

ఇటువంటి ఉత్తరం వ్రాయవలసివస్తుందని నేను ఊహించలేదు. సమాజంలో మనిషి విలువ డబ్బు మీద ఆధారపడి ఉండటం మనలాంటివాళ్ల దురదృష్టం. అన్ని వ్యాధులకంటే భయంకరమైనది దరిద్రం. అది అంటుకుపోతుందన్న భయంతో మన అనబడే వాళ్లంతా మనకి దూరంగా ఉంటారు. డబ్బులేదని తెలిస్తే మన నీడే మన వెనుక రాదు. రేపు ఎలా గడుస్తుందాని ప్రతిపూటా భయపడుతూ వెళ్లదీసే బ్రతుకులు మనవి. ఉన్నవాడి శాసనానికి మనం లోబడి బ్రతకాలి. వాటిని ఉల్లంఘించే హక్కు మనకి ఉండదు. నా జీవితంలో రోజులు ఇక మారవు అని నాకు అనిపిస్తోంది. మనల్ని ఆదుకోవాలంటే ఆ భగవంతుడికి మన పూర్వ జన్మల ఖర్మ అడ్డొస్తుందంటాడు. బీదవాడికయినా గౌరవంగా బ్రతికే అవకాశం ఉండాలి. అది కోల్పోయే ప్రమాదం ఏర్పడకూడదని తలుస్తాను. కొన్ని జీవితాలకి బ్రతికుండగా విలువుండదని నాకు అనిపించింది. నాతో పాటు మీ జీవితాల్లో కూడా విలువ కోల్పోకూడదని మీకు కొంతయినా ఉపశమనం కలిగిద్దామని ఆశించేను. ముందు ఆ సత్తిబాబుగాడి పీడ వదుల్చుకో లేకపోతే నా మిత్రుడు ఇరుక్కుంటాడు. పిల్లలు జాగ్రత్త. ఉన్నవాడి చేతయినా, లేనివాడి చేతయినా డబ్బు ఎంతటి పనయినా చేయించగలదని మా అమ్మ అంటూ ఉండేది. అది నిజమని నాకు ఇప్పుడు అనిపిస్తోంది. చదివేక ఈ ఉత్తరం చింపేయి. అది నీ మంచికే. ఎప్పటికీ మీ క్షేమం, నీ క్షమాపణ కోరుకునే –

**నీ భర్త.**

ఆ గదిలో కాంచన నిర్జీవంగా పడి ఉంది.

కుచేలరావు ముందు వెలుగుతున్న దీపం నిజాన్ని భరించలేని బాధతో కుమిలి, కుమిలి వెలుగుతోంది.

దీపం కుచేలరావు కళ్లలోని ఆశల వలయాన్ని చూసి జడుసుకున్నట్లు భయం, భయంగా వెలుగుతోంది.

ఆ దీపం దుఃఖపు చీకటి నిండిన ఆ గదిలో ఆశల జ్యోతిలా వెలగాలని విఫల... విఫలంగా వెలుగుతోంది.

ఆ దీపం ఆ గదిలో వెలుగునింపలేని చోట చీకట్లు నింపుతోంది.

కానీ,

ఏదో ఒక రోజున ఆ దీపమే కాకుండా, అలాంటి దీపాలన్నీ భగ్గున మండుతూ లేస్తాయి. ప్రళయకాళ రుద్రునిలా మహోజ్వల జ్వాలలుగా మారి దుర్మార్గులను, ధన మదాంధులను దహించి వేస్తాయి.

అప్పుడు–

దీపాలు చీకట్లు భయపడే వెలుగుల ప్రపంచాన్ని తప్పక వెలిగిస్తాయి.

★